"నో — నువ్వుండాలి. మనం కుబేర్‌కి చెప్పేద్దాం మనం ఏం చెయ్యబోతున్నామో అదంతా."

"తృష్ ఒకటి చెప్పు. నువ్వు కుబేర్ని లవ్ చేశావా లేదా, పెళ్ళికి ముందు కనీసం?"

"అఫ్కోర్స్ ఐ లవ్డ్ హిం. కానీ క్రమంగా అతని ధన తృష్ణ, అతని స్వార్థం, అతనొక జ్వాలా క్రూర స్వరూపంతో కనిపించడం మొదలయింది. అప్పట్నించి మా మధ్య అవగాహన పోయింది."

"అది సరిపోతుందంటావా అతన్ని వదిలెయ్యడానికి?"

"యూ బ్రూట్, నువ్వు డైవోర్సు కోర్టు జడ్జీలా నా నెత్తిన కూర్చొంటున్నావు. నువ్వు నాతో యూరప్ వచ్చేయకపోయావంటే నేను ఆత్మహత్య చేసుకుంటా ఇవాళ రాత్రే."

"బాబోయ్ ఇదేమ్టి తృష్ణా" అని గభరా పడిపోయాడు జ్ఞాన్. మళ్ళీ అన్నాడు—

"ఈ పని ఎలా చెయ్యాలో మనం రేపు కలసి జాగ్రత్తగా ఆలోచిద్దాం అంటున్నానుగా. ఎందుకింత రాద్ధాంతం చేస్తావు?"

"లేదు జ్ఞాన్ — నీ ధోరణి చూస్తుంటే ఇక నాకు వేరే మార్గం లేదని తెలుస్తోంది. ఐ కెనాట్ లివ్ వితౌట్ యూ మై డార్లింగ్! మై డెత్!" అంటూ అతని వక్షం మీద ఒరిగి ఏడుస్తోంది.

"ఒక్క పని చేద్దాం విను. ఇప్పుడు నేను బొంబే వదిలి హైదరాబాద్ వెళ్ళిపోతాను. కీర్తికి అంతా ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను."

"అయ్య బాబోయ్. దటీజ్ టెరిబుల్ — అంటే నువ్వు రానే రావు."

"నో నో. విను. ఎట్లాగయినా సరే కీర్తి ఒప్పుకోకపోయినా, నీతో వచ్చేస్తాను. ముందు ఈ పర్మేశ్వర్ పార్టీ మామూలుగా పూర్తిచెయ్. దాంతో మనం చేసే పనికి పెద్ద ఎక్స్‌ప్లోజివ్ పబ్లిసిటీ వుండదు."

"ఉంటే నీకు భయమన్నమాట. అంటే నాతో రావడానికి వెనకాడుతున్నావన్న మాటేగదా?"

"అదే తప్పు. చేసేదేదో అల్లరి చేయకుండా హుందాగానే చేద్దామని. మనం ఒక స్కాండల్ క్రియేట్ చేసి అమాయకుల్ని, ఇతరుల్ని కూడా వాళ్ళ తప్పు లేకుండానే వాళ్ళని అవమానానికి గురి చెయ్యడమెందుకు. ఆలోచించు."

"సరే — రేపు ఎక్కడ ఎన్నింటికి కలుద్దాం."

"నైనుకు ఒబెరాయ్ వచ్చేయ్ — లౌంజిలో కూర్చో. నేనొస్తాను. గంట గంటన్నర కూర్చుని మన ప్లానేదో నిర్ణయించుకుని దాని ప్రకారం నడుద్దాం."

"సరే, ఆర్ యూ ష్యూర్."

"సర్టన్లీ — నీవు పార్టీ కోసం తయారవు. కుబేర్ వస్తుండొచ్చు. వెడతాను."

"నో — కుబేర్ రాడు. అతనికి ఏదో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ వుందట. నన్ను అతన్ని ఎయిట్‌కి పికప్ చేసుకోమన్నాడు."

"ఫిర్ ఆప్ తయ్యార్ హోజావ్"

"తయ్యారేముంది. చీర కట్టుకుని సింపుల్‌గా వెళ్ళిపోతా"

"నో నో. ఇటీజ్ సీరియస్ — నువ్వు ఎప్పుడూ పార్టీకి ఎలా వెడతావో అలాగే వెళ్ళాలి. సింపుల్ వెంపుల్ పనికిరాదు. లేకపోతే ఏదో గొడవుందనుకుని కుబేర్ సస్పెక్ట్ చేస్తాడు."

"అయితే ఆ తయ్యారీ అంతా కావాలంటావా. జ్ఞాన్ అదంతా ఇప్పుడెలా చేసుకునేది, ఈ మనః స్థితిలో."

"ఎల్లాగయినా ఫుల్ మేకప్ చేసుకుని మామూలు తృష్ణ ది మోస్ట్ టాంటలైజింగ్ తృష్ణ అవ్వాలి" అంటూ కౌగిట్లోకి తీసుకుని గట్టిగా నలిపి ముద్దు పెట్టుకున్నాడు.

"అయితే టబ్‌లోకి దిగుతాను నువ్వూ రా" అంటూ టీజింగ్‌గా ప్లీజింగ్‌గా అడిగింది.

"నో డార్లింగ్, అనవసరంగా ఆలస్యం అవుతుంది. ఇప్పటికే ఆరు దాటింది. కీర్తి వెయిట్ చేస్తూ వుంటుంది"

"యూ వాంట్ సం హౌ గెట్ రిడ్ ఆఫ్ మీ?"

"ఓహ్, ఏమి టిః తృష్! నువ్వు అన్యాయంగా నన్ను అపార్థాలకు గురిచేసి బాధిస్తున్నావు. ఏ గొడవా లేకుండా నడుపుదామని నా అభిప్రాయం. నీవు చెప్పేవి గానీ, చేసేవి గానీ గొడవ అన్నిటినీ ఒక్కసారి ప్రెసిపిటేట్ చేస్తాయి."

"ఆల్ రైట్ — నేను టబ్‌లోకి దిగుతాను. నువ్వు ప్రక్కన కూర్చో."

(సశేషం)

కాలమ్‌ంటి కథ

# స్వయంకృతం

రాత్రి టైమ్ 11-30 అయినట్లు గోడ గడియారం టింగ్‌మని గంట కొట్టింది. పోలీస్ స్టేషన్‌లో ఫోన్ అదేపనిగా మ్రోగుతోంది. డ్యూటీలో వున్న ఎస్.ఐ. సుధాకరం ముందు టేబిల్ మీద కాళ్ళు పెట్టుకుని కుర్చీలో కునుకు తీస్తున్నాడు. నలుగురు పోలీసులు నైట్ రౌండ్‌కి వెళ్ళారు. ఇంటి విషయాలు ఆలోచిస్తూ పరధ్యానంగా వున్న కానిస్టేబుల్ కనకారావు విసుగ్గా ఫోన్ ఎత్తాడు.

"హల్లో...పోలీస్‌స్టేషన్...ఇక్కడ ఇంట్లో దొంగలు పడ్డారు.."అవతలి కంఠంలో ఆతృత, భయం...అప్పటికి కనకారావు మత్తు, పరధ్యానం వదలి లోకంలోకి వచ్చాడు. అడ్రస్ చెప్పండి-అడిగాడు. వీధి చెప్పింది నోట్ చేసుకున్నాడు. అంతే అవతలి వ్యక్తి ఫోన్ లాగేసుకున్నట్లు ఫోన్ డిస్‌కనెక్ట్ అయింది.



కనకారావు ఎస్.ఐ.ని లేపాడు."సార్...ఫలానా వీధిలో దొంగతనం జరిగింది. వెంటనే వెళ్ళాలి సార్..."నిద్ర పాడుచేసిన కనకారావు కేసి గుర్రుగా చూసి, టైమ్ చూశాడు అరగంట వుంది డిస్‌చార్జ్ అవుతాడు డ్యూటీ నుండి. ఎప్పుడూ వున్న కేసులే."12 గంటలకు వచ్చే ఎస్.ఐ. శ్యామలరావుగారు వెళ్తారులే..."అని నిర్లక్ష్యంగా నిద్రలోకి జారిపోయాడు.

'సార్...సార్' కనకారావు పిలుపు చెవిటివాడి ముందు శంఖం మోతలా అయింది.

శ్యామలరావు ఒక అరగంట డ్యూటీకి లేట్‌గా వచ్చి, ఒక మొహమాటం నవ్వు నవ్వి డ్యూటీలో జాయిన్ అయ్యాడు. డ్యూటీ నుండి డిస్‌చార్జ్ అయి ఇంటి ముఖం పట్టాడు. వాళ్ళుండే వీధిలోకి ఎంటర్ అయాడు. అప్పుడే ఒక జీప్ ఫాస్ట్‌గా అతని ప్రక్కనుండి పోయింది. ఇంటికి చేరి తలుపు తట్టి లతా! అని పిలిచాడు. తలుపు దానంతట అదే తెరచుకుంది. భార్య పలుకలేదని, లతా అని పిలుస్తూ ఇంటి మధ్య గదిలోకి వెళ్ళాడు.

మంచానికి కట్టేసి వున్న భార్య, బార్లా తెరచివున్న గాడ్రేజి బీరువా, చిందర వందరగా జల్లబడిన కాగితాలు వెక్కిరిస్తూ కనబడ్డాయి. సుదర్శనానికి దెబ్బకి నిద్రమత్తు వదిలిపోయింది. అపుడే శ్యామలరావు వచ్చిన జీప్ ఇంటి ముందు ఆగింది అంతా అయిపోయాక రావటం మాకు ఆనవాయితీ అన్నట్లు.

— చౌక్కాకుల వెంకటప్రసాద్